# ఆకాంక్ష

తెలంగాణ రాజకీయ వ్యాసాలు



గుండెబోయిన శ్రీనివాస్

# ఆకాంక్ష

తెలంగాణ రాజకీయ వ్యాసాలు

గుండెబోయిన శ్రీనివాస్

చెలిమి సాహిత్య సాంస్కృతిక వేదిక
వరంగల్

**AAKAANKSHA**
Telangana Political Essays

**Gundeboina Srinivas**

First edition
November 2012

Cover Design : **Raamaa Chandramouli**

Type Setting : **Vavilala Prasad**

Publication No.: 3

Published by :
**Chelimi Sahitya Sanskritika Vedika**
WARANGAL.

For copies :
**Mettu Ravinder**
H.No. 1-386/3, Chanakyapuri,
Bheemaram, HANAMKONDA,
Warangal. Cell : 9908763566

**Gundeboina Srinivas**
H.No. 3-1-74/1/A, Kakatiya Colony,
HANAMKONDA - 506 011.
Warangal. Cell : 9985194697

Price : **Rs. 70/-**

# కృతజ్ఞతలు

ఈ సంకలనంలోని రెండు, మూడు వ్యాసాలు మినహా మిగతావన్నీ కూడా ఆంధ్రప్రభ ఎడిటోరియల్ పేజీలో ఆయా సందర్భాలలో (2005-08) రాసినవి. ఇందులో కొన్ని 'ప్రస్తావన' శీర్షికన వారం వారం రాసినవి. ఈ వ్యాసాలు రాయడానికి నన్ను ప్రోత్సహించిన జర్నలిస్టు మిత్రులు ఠంయ్యాల అనంతశయనం, పిన్నా శివకుమార్ గార్లకు, సీనియర్ జర్నలిస్టు యస్. మోహన్ రావు గారికి, ఆంధ్రప్రభ యాజమాన్యానికి కృతజ్ఞతలు.

పుస్తక రూపంలో తీసుకు వస్తున్న సందర్భంలో వీటిని చదివి తగు సూచనలు చేసిన పెద్దలు రామా చంద్రమౌళి, నాగిళ్ళ రామశాస్త్రి, పి. వీరబ్రహ్మచారి గార్లకు కృతజ్ఞతలు.

అనేక ఒత్తిళ్ళు వున్నప్పటికీ తీరిక చేసుకుని సకాలంలో ముందుమాట రాసిన వరవరరావు సార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు.

అలాగే ఐదేళ్ళ క్రింద అటక మీదికెక్కించిన ఈ వ్యాసాల దుమ్ము దులిపి వాటిని ఓపికగా చదివి, ముందుమాట రాసి, ప్రచురణ భారాన్ని తన భుజస్కంధాలపై వేసుకొని "చెలిమి సాహిత్య సాంస్కృతిక వేదిక" ద్వారా అచ్చు రూపంలోకి తీసుకు వస్తున్న సాహితీ విమర్శకులు మెట్టు రవీందర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు.

**తేది : 08-11-2012** **– గుండెబోయిన శ్రీనివాస్**

# ప్రత్యేక కృతజ్ఞతలు

ఈ పుస్తక ప్రచురణకు హార్దికంగానే కాక, ఆర్థిక తోడ్పాటును అందించిన గౌరవనీయులు నాగిళ్ళ రామశాస్త్రి, రామా చంద్రమౌళి, మెట్టు మురళీధర్, పి. వీరబ్రహ్మచారి, పొరండ్ల సత్యం, చల్లగురుగుల సాంబయ్య గార్లకు 'చెలిమి' తరపున ప్రత్యేక కృతజ్ఞతలు.

చెలిమి సాహిత్య సాంస్కృతిక వేదిక, వరంగల్.

## వ్యాసాల వరుస...


| | | | |
|---|---|---|---|
| గుండె తెలంగాణ 'గొంతుకలోన కొట్టాడుతున్నది' | | – వరవరరావు | i |
| ఆరని జ్వాల తెలంగాణ ఆకాంక్ష | | – మెట్టు రవీందర్ | x |
| 1. | ఆజంజాహి మిల్స్ – ఒక నివాళి | | 1 |
| 2. | 'తెలంగాణా'కు సబ్ కమిటీ నిరాకరిస్తే..? | | 3 |
| 3. | బాబు ఓటమి నితీష్‌ను ఎందుకు ఆశ్చర్యపరచినట్లు? | | 8 |
| 4. | తెలంగాణాపై బి.జె.పి కప్పదాట్లు ! | | 11 |
| 5. | నాయకుల కన్నా తెలంగాణా ఆకాంక్ష బలమైనది | | 14 |
| 6. | నేర్చుకుంటే అందరికీ పాఠాలున్నాయ్ ! | | 17 |
| 7. | తెలంగాణాపై ఎందుకింత అస్పష్టత? | | 21 |
| 8. | 'భూమి' చుట్టూ తిరుగుతున్న రాజకీయాలు ! | | 24 |
| 9. | తెలుగు దేశం వైఖరిలో మార్పు వచ్చిందా ? | | 28 |
| 10. | గిట్టుబాటు రాజకీయాలు | | 31 |
| 11. | తిట్ల జాతర.. విలువల పాతర ! | | 34 |
| 12. | దిద్దుబాటు దిశగా 'దేశం' అడుగులు ! | | 37 |
| 13. | ఒక ఓటు –రెండు నాల్కలు ! | | 40 |
| 14. | అధికారం సరే ! మరి అవాంతరాల మాటేమిటి? | | 43 |
| 15. | తేల్చుకోవాల్సింది తెలంగాణ నేతలే ! | | 46 |
| 16. | ఆ'సమయం' ఎప్పుడో ! | | 49 |
| 17. | అంతిమ నిర్ణయం అధిష్ఠానానిదే ! | | 52 |
| 18. | మూడో ప్రత్యామ్నాయానికి ప్రాతిపదిక ఏమిటి? | | 55 |
| 19. | రాయితీల రాజకీయం ! | | 57 |
| 20. | మారకపోతే 'దేశం' మనుగడ కష్టమే ! | | 60 |
| 21. | సోనియా పర్యటన సందేశం ఏమిటి? | | 63 |
| 22. | ఆ ముగ్గురికే అసలు పరీక్ష !! | | 67 |
| 23. | మార్పు ఎవరిలో రావాలి? | | 71 |
| 24. | అంకిత భావం ఎంత? | | 74 |
| 25. | వ్యూహం కొరవడిన తెరాస ! | | 77 |
| 26. | కొత్త ఎత్తులు – కొత్త పొత్తులు | | 81 |
| 27. | గ్లామర్ ఒక్కటే గట్టెక్కిస్తుందా ? | | 85 |
| 28. | తెలంగాణా ఉద్యమంలో విజయశాంతి పాత్ర ఏమిటి? | | 89 |
| 29. | వారిది పూర్తిగా ఆధిపత్యవాదం | | 92 |
| 30. | జె.ఎ.సి.లకు జై (అసలైన అజెండా ప్రజల ఆకాంక్షే !) | | 95 |

# 1. ఆజంజాహి మిల్స్ - ఒక నివాళి !

వరంగల్ లోని వెంకట్రామా టాకీసు నుండి నర్సంపేట వైపు రోడ్డుపై ప్రయాణిస్తూ ఉన్నప్పుడు, పొరపాటున కూడా కుడివైపుకు చూసే ప్రయత్నం చేయకండి. అదునుపట్ల చూశారంటే మీరు అదిరిపడతారు. ఎదురుగా ఉన్న వెలితి ఏదో మిమ్మల్ని వెక్కిరిస్తూ కనిపిస్తుంది. రాజసానికి ప్రతీకలుగా నిలిచి ఉండే ఆజంజాహి మిల్లు గోడలు పండుటాకుల్లా రాల్చబడిన దృశ్యం మీ పేగుల్ని మెలిపెట్టవచ్చు.

గత వైభవ జ్ఞాపకాలలోకి అవి మిమ్మల్ని అమాంతం నెట్టివేయవచ్చు. కాకతీయ సామ్రాజ్యం మరోసారి మీ కళ్ళముందే కూల్చబడినట్లు, ఏకశిలా నగరమంతా ఎకాఎకిన అనాథలా మారినట్లు, అక్కడి శిథిలాలు మీ జ్ఞాపకాలను చిందరవందర చేయవచ్చు. గోడలపై పడుతున్న గడ్డపారలు గుండెల్లో దిగుతున్న అనుభూతి మీ మనసును బరువెక్కించవచ్చు.

'మిల్స్ కాలనీ'! నిజంగా పేదవాడికి రెండు పూటలా తిండిపెట్టిన 'మీల్స్' కాలనీ! ఆ బీదవాడి బతుకు దుర్గం బీడుపడ్డాక అక్కడి శిథిలాల నుండి ఎందరి వ్యథలను వినగలము? ఎన్నెన్ని కథలకు నిట్టూర్చగలం? ఇప్పుడు అక్కడ "మిల్స్ లేవు - మీల్సూ లేదు". బట్టనిచ్చి, నగరానికి బతుకునిచ్చిన మిల్లు. దాని నడతకు నాగరికపు నాజూకులు అద్దిన మిల్లు. తానే ఒక మేలుకొలుపై నిలిచిన మిల్లు. ఎందరినో అమ్మలాగా ఆదరించిన మిల్లు. ఎందరెందరినో అందలాలు ఎక్కించిన మిల్లు. అందరికీ అన్నీ అయి చివరికి ఎవరికీ ఏమీ కాకుండా ఎందుకు తయారయినట్లు? ఎవరి రాక్షసక్రీడకు ఈ మిల్లు తల్లి నిస్సహాయంగా నేలకొరిగినట్లు? గతమూ, వర్తమానమని కాదు, ఈ తల్లి పేరు తలవకుండా పెరిగినవారు లేరు. గల్లీ నుండి ఢిల్లీ దాకా ఎగబాకని వారు లేరు. పాడియావు లాంటి మిల్లు పాడెమీదికి చేరుతుంటే కొట్లాడి ఆపినవారు ఒక్కరూ లేరు. శృతిపక్షమో, అతిపక్షమో, మొసలి కన్నీటి వరదకు మినహాయింపే లేదు.

నగరానికే అందమైన నగలాంటి మిల్లుపై వగల ప్రేమలు ఒలకబోసి వధ్యశిల మీదికి చేర్చింది ఒక్కరా? ఇద్దరా? నిద్దురలో కూడా విడువని ఖద్దరు

చౌక్కాల శాల్తీల నుండి రంగు వెలసి కూడా వీరంగమాడే 'హంగు'వీరుల దాకా అందరి వాదమూ ఒక్కటే. అన్ని వాదాలూ అంతరించి చివరికి అవకాశవాదమై తేలినట్లు మిల్లు సమాధులపై నేడు కొత్త పునాదులు వెలుస్తున్నాయి.

అరరే ! ఇక్కడొక మిల్లు ఉండాలే! అంటూ అటువైపు వెళ్ళినపుడు మీరు ఇక బోలెడు ఆశ్చర్యపోవచ్చు. మిల్లును మించిన సరికొత్త కట్టడాలు రేపోమాపో అక్కడ కొలువుదీరవచ్చు. నెత్తుటి గాయానికి మెత్తిన అత్తరు లేపనం లాగా అవి మనకు మరింత వికారం కలిగించినా కలిగించవచ్చు. ఇక నుండి మనకక్కడ ఆజంజాహి మిల్లుకు సంబంధించిన ఆనవాళ్లు ఏవీ కనిపించవు. తను ఒక జ్ఞాపకమై మన మనసుల్లో చేసిన 'గాయం' తప్ప !

(ఆజంజాహి మిల్లును మూసివేసినట్లు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన సందర్భంగా రాసింది.)

# 2. 'తెలంగాణ'కు సబ్ కమిటీ నిరాకరిస్తే..?

తెలంగాణా రాష్ట్ర సమితి నాయకుడు. కేంద్ర కార్మిక శాఖ మంత్రి కె. చంద్రశేఖర్‌రావుకు మంచి వ్యూహకర్తగా పేరుంది. పార్టీని స్థాపించింది మొదలు గత ఎన్నికలలో పోటీ చేసి గెలిచే వరకూ ఆయన అనుసరించిన ఎత్తుగడలు పన్నిన వ్యూహాలు ఆయనకు ఆ పేరును తెచ్చిపెట్టాయి. వర్తమాన రాజకీయాలను అంచనా వేయడంలోనూ, మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు కనిపెట్టుకుంటూ తదనుగుణంగా పావులు కదపడంలోనూ ఆయనది ప్రత్యేక శైలి అని ఆయన అభిమానులు చెబుతుంటారు.

తెలంగాణా కాంగ్రెస్ నేతలు టిఆర్ ఎస్ ప్రాధాన్యతను గుర్తించేటట్లు చేయడంలోనూ, టిఆర్ఎస్‌తో కనుక పొత్తు పెట్టుకోకపోయినట్లయితే ఏప్రిల్ 2004 ఎన్నికల యుద్ధంలో గెలవలేమేమో అని అనుమానపడేటట్లు చేయడంలోనూ తద్వారా తమ పార్టీతో కాంగ్రెస్ పార్టీ పొత్తుపెట్టుకోక తప్పని పరిస్థితిని కల్పించడంలోనూ ఆయన చాల చాకచాక్యంగా వ్యవహరించారు. అలాంటి కెసిఆర్, తెలంగాణ ఉద్యమ భవితవ్యాన్ని వేరొక పార్టీ అధినేత్రి అయిన సోనియాగాంధీ ఇష్టాయిష్టాలకు ఎలా వదిలిపెట్టినట్లు? మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు నిర్ణయాన్ని ఆ ఉద్యమంతో ప్రత్యక్ష సంబంధం లేని మరో వ్యక్తి చేతిలో పెట్టి ఎందుకు ఎదురుచూస్తున్నట్లు?

కలిసి ఎన్నికల్లో పోటీ చేసినంత మాత్రాన, కలిసి అధికారం పంచుకుంటున్నంత మాత్రాన ఇతర మార్గాలను పక్కనపెట్టి ఆయన ఒక కాంగ్రెస్ నాయకుడి మాదిరిగా కాంగ్రెస్ పార్టీ అధినేత్రి పైనే అంత నమ్మకం ఎందుకు పెట్టుకున్నట్టు? కాంగ్రెస్ నేతల పరిస్థితి వేరు! వాళ్ళు ఎవరు ఎక్కడ ఏ తిరుగుబాటు 'జెండా' పట్టుకున్నా ఆఖరికి అధిష్ఠానం ఎజెండా కిందికి అవలీలగా ఒదిగిపోతారు.

మరి కెసిఆర్? ఒక బలమైన ఉద్యమాన్ని నడుపుతున్న నాయకుడు.

ప్రజల ఆకాంక్షలే తన ఆశయంగా, రాష్ట్రం ఏర్పాటే ఏకైక ఎజెండాగా రాజకీయం నెరుపుతున్న వ్యక్తి. కెసిఆర్ వ్యవహార శైలి పట్ల టిఆర్ఎస్‌లోని ఒక వర్గం మొదటినుండీ అసంతృప్తితో ఉంది. ప్రజాస్వామిక నిర్ణయాలకు విలువ ఇవ్వరని, ఏకపక్షంగా వ్యవహరిస్తారని వీళ్ళు జనాంతిక సంభాషణల్లో చెబుతుంటారు. టిఆర్ఎస్ నుండి బయటికి వెళ్ళిన వాళ్ళు కూడా ఇదే ఆరోపణలు చేయడం అందరికీ గుర్తుండే ఉంటుంది. కాని ఒక్క విజయం వంద తప్పుల్ని కప్పిపుచ్చుతుంది.

ఒక అంశం మీద ఉమ్మడిగా ఒప్పందాన్ని కుదుర్చుకున్న భాగస్వాములు అందుకోసం ఉమ్మడిగా కృషి చేయడం రివాజు. కానీ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు అంశం ఆధారంగా ఎన్నికల్లో పొత్తుపెట్టుకున్న కాంగ్రెస్ టిఆర్ఎస్‌లు ఎన్నికల తర్వాత అపరిచితుల్లాగా వ్యవహరిస్తున్నాయి. ఇందులో టిఆర్ఎస్ తప్పు ఎంత ఉందో కాంగ్రెస్ తప్పు కూడా అంతే ఉంది. అయితే ఒక ఉద్యమపార్టీగా కాంగ్రెస్‌ను తనతోపాటు నడిచివచ్చేటట్లు చేయడంలో మాత్రం టిఆర్ఎస్ విఫలమైంది.

ఎన్నికల పొత్తు కుదిర్చిన కాంగ్రెస్ నాయకులను, తెలంగాణా కావాలంటూ బలంగా వాదిస్తున్న తెలంగాణా కాంగ్రెస్ నాయకులను తమ రాష్ట్ర ఏర్పాటు కోసం చేస్తున్న కార్యక్రమాలలో భాగస్వాములను చేసినట్లయితే పరిస్థితి వేరుగా ఉండేది. కానీ, కెసిఆర్ తెలంగాణా కాంగ్రెస్ నేతలు (ఆ మాటకొస్తే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను కూడా) ఏమాత్రం ఖాతరు చేయకుండా అంతా అధిష్ఠానం దగ్గరే చూసుకుంటామంటూ ప్రకటించడం పట్ల తెలంగాణా కాంగ్రెస్ నాయకులు గుర్రుగా ఉన్నారు. ఇందుకు భిన్నంగా పార్టీలు వేరయితేనేమి మనమంతా తెలంగాణా వాసులం కాబట్టి కలిసే తెలంగాణా ఏర్పాటుకు ప్రయత్నిద్దాం రండి అంటూ 'పిలిచి బద్‌నాం' చేసినట్లయితే వాళ్ళ స్పందన ఎట్లా ఉండేదో? ఎంత మంది కలిసొచ్చేవారో! ఎందరు తప్పుకు తిరిగేవారో తెలిసివచ్చేది.

రాష్ట్ర కాంగ్రెస్‌లోని సమైక్యవాదులను ఎదుర్కోవడంలో కూడా కెసిఆర్ ఇలాంటి తప్పిదమే చేశారు. రాష్ట్రంలో బలమైన నాయకుడుగా అవతరించిన వై.ఎస్. రాజశేఖరరెడ్డిపై అసంతృప్తిని బలంగా వ్యక్తం చేస్తున్నది ప్రస్తుతం తెలంగాణాకు చెందిన కాంగ్రెస్ నేతలు మాత్రమే. కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడే ఎం. సత్యనారాయణరావు, ఢిల్లీలో రాజకీయం నెరపగల జి. వెంకటస్వామి, నోరున్న మనిషి కేశవరావు, వ్యూహాత్మకంగా మౌనంగా ఉంటున్న డి. శ్రీనివాస్, చిన్నారెడ్డిలు కూడా తెలంగాణా రావాలని కోరుకుంటున్నవాళ్ళే. అధికార రాజకీయాలను ఒంటబట్టించుకున్న కెసిఆర్ వీళ్ళను తన వ్యూహానికి తగిన విధంగా మార్చుకోవడంలో కూడా విఫలమయ్యారు.

ఈ నేతలందరినీ తెలంగాణాకు అనుకూలంగా సమైక్యవాదానికి వ్యతిరేకంగా మోహరించినట్లయితే వైఎస్ ఇప్పుడున్నంత బలంగా ఉండి ఉండేవారు కాదు. పైగా ఏమాత్రం సంయమనం లేకుండా 'తూ కిత్తా? మై కిత్తా' అంటూ వాళ్ళతో తిట్లకు దిగుతుండడం పట్ల తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు సంబంధంలేని అనేక ఇతర అంశాలు తెరమీదికి వస్తున్నాయి. ఇలాంటి వాటి వల్ల అసలు సమస్య పక్కకు నెట్టబడుతుందని ఆయన ఆలోచిస్తున్నట్టు లేదు. కలిసి రావడానికి అవకాశమున్న ఇంతమందిని కాదనుకొని ఢిల్లీలో తానొక్కడే నెరుపుతున్న మంత్రాంగం వల్ల ఏమయినా పరిస్థితులు రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా మారుతున్నాయా అంటే అదీ లేదు.

అనగా.. అనగా.. ఓ సబ్ కమిటీ వేసి దాని నివేదిక రానివ్వండి తెలంగాణా సంగతి అప్పుడు చూద్దాం అనడం తప్పించి అంతకు మించి రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ కదిలింది లేదు. యుపిఎ 'విజయోత్సవం' సందర్భంగా తెలంగాణా విషయం సబ్ కమిటీ చూసుకుంటుందని సోనియా ప్రకటించడం కూడా పై విషయాన్నే ధ్రువీకరిస్తోంది. కెసిఆర్‌కు సంబంధించి తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఒక్కటే జీవన్మరణ సమస్య. కానీ సోనియాకు అలా కాదు. ఆమెకు ఉన్న అనేకానేక సమస్యల్లో తెలంగాణా

అంశం ఒక్కటి మాత్రమే! అందుకే ఈ సమస్యను ఆమె సబ్ కమిటీకి పరిమితం చేసింది.

సబ్ కమిటీలో ఉన్న వ్యక్తులెవరికి కూడా తెలంగాణాపై అవగాహన లేదు. ఈ కమిటీ చేసేది వివిధ పార్టీల అభిప్రాయ సేకరణే కనుక ఇల్లు అలకగానే పండుగ కాదని మనకు తెలుస్తూనేఉంది! ఏదో ఒకరోజు ఈ కమిటీ నివేదిక సమర్పించబడి తెలంగాణా ఏర్పాటుకు అన్ని పార్టీలు ఒప్పుకోవడం లేదని తీర్మానిస్తే సోనియా మనోగతం ఎట్లా ఉంటుంది?

తీర్మానానికి విరుద్ధంగా తెలంగాణా ఇచ్చేస్తానంటారా! అలాకాక టిడిపి ప్రయోజనాల కోసం కాకినాడ తీర్మానాన్ని కుదువపెట్టిన బిజెపి లాగా ప్రస్తుతం కేంద్రంలోని అధికార ఉమ్మడి రాజకీయాల కోసం తెలంగాణా ఏర్పాటును వాయిదా వేస్తానంటే మన కెసిఆర్ ఏం చేస్తారు? 'దేవత సోనియా' అని కీర్తించిన నోటితోనే తిట్ల దండకాన్ని అందుకుంటారా? ఒకవేళ ఘోరం.. దారుణం.. మోసం.. అన్యాయం అంటూ అప్పుడు రోడ్లమీదికి వస్తే ప్రజలప్రతిస్పందన ఎట్లా ఉంటుంది? ఒక బలమైన ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న వ్యక్తి ఇంత బలహీనమైన రాజకీయాలు చేయగలడంటే మనం నిజంగా నమ్మగలమా? మాట వరసకి కెసిఆర్ వ్యూహమే సరైనది అనుకున్నా. రాష్ట్రంలోని ఏ ఇతర నాయకుల ప్రమేయం లేకుండా సోనియాతో తానే వ్యవహారం నెరుపుతానన్న వ్యక్తి తెలంగాణా రాష్ట్రాన్ని ఇస్తామనో! ఇవ్వమనో! ఆమె చేతనే నేరుగా ఎందుకు చెప్పించలేకపోయారు? ఆమె కనుక ఎన్నికల పొత్తు సమయంలో తెలంగాణా అంశంపై ఒక స్పష్టమైన ప్రకటన చేసి ఉండినట్లయితే ఈ దిక్కుమాలిన ఎస్సార్సీ, సబ్ కమిటీ గొడవలు ఉండేవి కాదు కదా! ఢిల్లీలో కెసిఆర్ ఎంత కష్టపడుతున్నారో కానీ, ఇక్కడ గల్లీలలో కార్యకర్తల పరిస్థితి మాత్రం దయనీయంగా ఉంది.

ప్రభుత్వంలో భాగస్వాములై కూడా ఇటు ప్రజా సమస్యలు తీర్చే అవకాశం

లేక, అటు రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించే పరిస్థితులూ కానరాక వాళ్ళు కాళ్లు కాలిన పిల్లుల్లాగా తిరుగాడుతున్నారు. ఇప్పటికే ప్రజల నుండి తీవ్ర అసంతృప్తిని ఎదుర్కొంటున్న టిఆర్ఎస్‌కు ఇప్పుడు మరిన్ని కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన సినీ నటి విజయశాంతి తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై ఉద్యమించేందుకు రంగంలోకి దిగారు. మావోయిస్టులు కూడా విజయశాంతిని తెలంగాణాపై ఆమె వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు నక్సలైట్ల ఎజెండానే మా ఎజెండా అంటూ ప్రకటించి సంచలనం సృష్టించిన కెసిఆర్‌కు అదే నక్సలైట్ల (మావోయిస్టుల) నుండి హెచ్చరిక ఒకటి రానే వచ్చింది.

జూన్ 15వ తేదీలోపు తమ తమ మంత్రి పదవులకు రాజీనామాలు చేసి నాయకులంతా తెలంగాణా కోసం ఉద్యమించాలని ఒక డెడ్‌లైన్ విధించారు. దీనికి కెసిఆర్ ఇప్పుడు ఎట్లా స్పందిస్తారో? మావోయిస్టులు డిమాండ్ చేసినట్లు మంత్రి పదవులు వదులుకుంటారా? లేక మేడం సోనియాతో మాట్లాడి తెలంగాణ ఏర్పాటుకు కొత్త డెడ్‌లైన్ ఏదైనా ప్రకటిస్తారో చూడాల్సివుంది.

వ్యక్తిగత జీవితాల్లో అయినా ఉద్యమాల్లో అయినా మాటలకన్నా చేతలే చాలా ముఖ్యం. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుంటే ఫలితం ఉండదు మరి.

17 జూన్ 2005

# 3. బాబు ఓటమి నితీష్‌ను ఎందుకు ఆశ్చర్యపరిచినట్లు?

పాలకుల మనస్తత్వం దాదాపు ఎప్పుడూ ఒకేలాగుంటుంది. మాటలు, చేతలు, ప్రతిస్పందన అటు ఇటుగా ఒకేలాగుంటాయి. అది బీహార్ అయినా, అస్సాం అయినా, ఆంధ్రప్రదేశ్ అయినా వాళ్ళ వ్యక్తీకరణ ఒకే మూసలో పోసి తీసినట్టుగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌ను ఇంతగా అభివృద్ధి చేసిన చంద్రబాబు ఓడిపోవడం ఆశ్చర్యకరమని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వ్యాఖ్యానించడం ఈకోవలోకే వస్తుంది. ఇటీవల జరిగిన ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన నితీష్, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో కలుసుకున్నారు.

ఆ సందర్భంగా అక్కడికి వచ్చిన విలేఖరులతో ముచ్చటిస్తూ, హైదరాబాద్ నగరం ఎంతో బాగుందని రాష్ట్రాన్ని ఇంతగా (ఎంతగానో?) అభివృద్ధి చేసిన చంద్రబాబు ఎన్నికలలో ఎలా ఓడిపోయారని నితీష్ కుమార్ బోలెడు ఆశ్చర్యాన్ని ప్రకటించారు. బాబుగారు ఓడిపోయి ఇరవై నెలలు గడిచిపోయిన తరువాత ఈయన ఇంత తీరికగా ఆశ్చర్యపోవడం చూసి అంతేస్థాయిలో ఆశ్చర్యపోవడం తెలుగు ప్రజల వంతయ్యింది. ఎందుకంటే ఆయనను ఆశ్చర్యపరచిన దృశ్యాలు అటువంటివి మరి! హైదరాబాద్ నగరం ఎంతగానో అభివృద్ధి చెందిందట! రాష్ట్రం చాలా బాగా అభివృద్ధి చెందిందట! అభివృద్ధికి నితీష్‌బాబు నిర్వచనం ఏమిటో మనకైతే తెలియదు కానీ, ఆయన వ్యక్తపరచిన అభిప్రాయం ప్రకారం రోడ్లు, ఫ్లైవోవర్ బ్రిడ్జీలతో హైదరాబాద్ నగరం అందంగా కనిపిస్తోందిట!

ఇది పొరుగు ప్రాంతాల నుండి వచ్చే సందర్శకుల లాగే ఆయన కూడా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారే తప్ప మిగతా విషయాల లోతులలోకి వెళ్లే ప్రయత్నం చేయలేదు. ఇంతకీ చంద్రబాబు ప్రభుత్వం ఎందుకు ఓడిపోయిందన్నది మొదటి ప్రశ్న. అయితే తెలుగేతర సమాజం ఎందుకు బాబు ఓటమికి ఆశ్చర్యపోతున్నదన్నది

రెండవ ప్రశ్న. తెలుగు ప్రజలకు అవసరమైనది బయటివాళ్ళకు జీర్ణం కాకపోవడానికి గల కారణాలేమిటన్నది ఈ రెండు ప్రశ్నలు కలగలసిన ప్రశ్న. గెలుపుకైనా, ఓటమికైనా ఏవో కొన్ని బలమైన కారణాలు ఉండే ఉంటాయి. ఆ కారణాలను గుర్తించడం, విశ్లేషించడం, అవసరమైన మేరకు గుణపాఠాలను నేర్చుకోవడం విజ్ఞులైన వారు చేయాల్సిన అసలైన పని. కానీ వీరెవరికీ నిజాలను తెలుసుకునే ఓపిక లేదు. నిజాలతో దాదాపు వీరికి పని ఉన్నట్టే కనిపించడం లేదు.

"చంద్రబాబు నాయుడు చేసిన ఘనకార్యాలేమిటి? వాటివల్ల జరిగిన అనర్థాలేమిటి? తద్వారా ఆయన ఓటమికి దారితీసిన పరిస్థితులేమిటో తెలుగు ప్రజలకు మాత్రమే తెలుసు. ఆయన చేసిన పనులకన్నా వాటిని చేయబోతున్నట్టు చేసుకున్న ప్రచారం ఎక్కువ. ఆ ప్రచారాన్ని నమ్మించడానికి మీడియా చేసిన ఆర్భాటం ఇంకా ఎక్కువ?"

చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాల కన్నా, తన ప్రచారం కోసం ప్రత్యేకంగా రచించుకున్న పథకాలే బయటి సమాజంలో బహుళ ప్రచారం పొందాయి. ఆయన ఒక పథకం ప్రకారం ఈ ప్రచార పథకాలను జనబాహుళ్యంలోకి వదిలి, కొద్ది సంవత్సరాల పాటు ఇక్కడ ఏదో జరుగుతన్నట్లున్నది అనే భ్రమను మాత్రం కలిగించ గలిగారు. ఆ భ్రమల నుండి బయటపడ్డారు కనుకనే తెలుగు ప్రజలు చంద్రబాబును ఘోరంగా ఓడించారు.

కానీ ఆ భ్రమలను వాస్తవంగా భావిస్తున్న వర్గమొకటి ఇప్పటికీ ఉన్నదని నితీష్‌కుమార్ లాంటి వాళ్ళు ఇప్పటికీ మనకు గుర్తు చేస్తుంటారు. ఈ వర్గం దృష్టిలో చంద్రబాబు ఒక అద్భుతమైన పరిపాలకుడు. ఆయన పాలన అభివృద్ధికి ఒక నమూనా. రాష్ట్ర ఏర్పాటు నుండి ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని కూడా బాబు 'ఖాతా'కు జమచేసి మాట్లాడటం వీళ్ళకు ఒక ఫ్యాషన్. చంద్రబాబు పాలన గురించి నితీష్ కుమార్ పరవశించి పోయి పొగుడుతూ ఉంటే అతడి పక్కనే ఉన్న బాబు మాత్రం ఆచితూచి మాట్లాడారట. చంద్రబాబు నిగ్రహానికి తన ఓటమి వెనుక గల పరిస్థితుల

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Aakanksha+Vyasalu**

* * *